TELUGU NEWS INTERNATIONAL
అంతర్జాతీయ తెలుగు వార్తా వేదిక
WWW.TNILIVE.COM

# డల్లాస్‌లో తానా-పద్మావతి విశ్వవిద్యాలయ సంగీత తరగతులు




తానా-పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో సంగీతంలో అడ్వాన్స్డ్ డిప్లొమా తరగతులను నిర్వహిస్తోంది. తానా అంతర్జాతీయ విద్యా వ్యవహారాల విభాగ అధ్యక్షులు డా.తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ తాను ఎంతో శ్రమకోర్చి పద్మావతి విశ్వవిద్యాలయ అధికారులతో చర్చలు జరిపి ఈ సంగీత తరగతులకు ప్రాణం పోశానని ప్రవాసంలో సంగీతం నేర్చుకోవాలనుకునే విద్యార్థులకు ఇది గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. ప్రసాద్ ఎంతో సమయాన్ని వెచ్చించి ఈ మహదావకాశానికి ఊపిరి పోశారని తానా అధ్యక్షుడు జంపాల చౌదరి అభినందనలు తెలిపారు. తానా సంగీత కోర్సుల సమన్వయకర్త అనిపిండి మీనాక్షి మాట్లాడుతూ ఈ తరగతుల ద్వారా అమెరికాలోనె పరీక్షలు రాసి పట్టాలు పొందవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. ఈ తరగతుల్లో లెవెల్-1, లెవెల్-2లు ఉంటాయని పేర్కొన్నారు. డల్లాస్‌లో నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో 100మంది విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 20లోపు ఈ క్రింది వివరాల్లో సంప్రదించి కోర్సుల్లో చేరవచ్చునని వారు తెలిపారు.

Academic Programs: (MUSIC)

★ Level 1 — Diploma in Introductory Music

★ Level 2 — Diploma in Music

★ Level 3 — Diploma in Music

★ Level 4 — Advanced Diploma in Music

★ ప్రస్తుతం, విద్యార్థులు లెవెల్ 1 మరియు లెవెల్ 2 సంగీతం కోర్సుల్లో నమోదు కావచ్చు.
★ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఒక్కో లెవెల్ కు 12 క్రెడిట్స్ ఇస్తుంది.
★ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుండి విద్యార్థులు అందుకున్న డిప్లొమాలు ఎన్నారై విద్యార్థులకు అదనపు విద్యా కార్యక్రమంగా భావిస్తారు. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాలు ఈ క్రెడిట్స్ ను గుర్తించవచ్చు. కాబట్టి, మేము వారు విశ్వవిద్యాలయాల్లో దరఖాస్తు చేసినప్పుడు వారి సంబంధిత అధికారులతో తనిఖీ చేసుకోవాలని విద్యార్థులను సూచిస్తున్నాము.
★ విద్యార్థులు ఉత్తర అమెరికాలో ఎక్కడనుంచి అయినా ఏ సంగీత ఉపాధ్యాయుల నుండి సంగీతం నేర్చుకోవచ్చు.
★ ఈ సంగీత కోర్సుల్లో నమోదుకు కనీస వయసు 10 సంవత్సరాలు మరియు విద్యార్థినులు మాత్రమే నమోదు కాగలరు.
★ పరీక్షా ఫీజు తో కలిపి ఒక్కో లెవెల్ కు ఫీజు 300 డాలర్లు మాత్రమే.
★ లెవెల్ 1, 2 మరియు 3 చివర్లో విద్యార్థుల నైపుణ్యత ను స్థానికముగా తానా నేషనల్ మ్యూజిక్ కోఆర్డినేటర్ మరియు వారి బృందం కలిసి నిర్ణయిస్తారు. లెవెల్ 4కు విశ్వవిద్యాలయ అధికారులు వ్యక్తిగతంగా సమీక్షించి థియరీ అండ్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అర్హత గల గ్రాడ్యుయేట్ విద్యార్థులకు డిప్లొమాలను అమెరికాలో ఒక అధికారిక స్నాతకోత్సవం లో బహుకరిస్తారు.
★ ప్రతి లెవెల్ లో ఉత్తీర్ణులు అవ్వడానికి కనీసం 45% మార్కులు సాధించాలి. 70 శాతం సాధిస్తే “డిస్టింక్షన్” గా పరిగణిస్తారు.
★ దయచేసి నమోదు ఫారం కోసం www.tana.org ను సందర్శించి పేర్కొన్న విధంగా ప్రక్రియను పూర్తి చేయాలి.

★ మీనాక్షి అనిపిండి, తానా నేషనల్ మ్యూజిక్ కోఆర్డినేటర్ tanamusiccoordinator@gmail.com

★ డాక్టర్ ప్రసాద్ తోటకూర, ఛైర్మన్- తానా ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ అఫిలియేషన్- 817-300-4747 or tanaieachair@gmail.com

★ డాక్టర్ జంపాల చౌదరి, తానా అధ్యక్షులు- 937-475-7809 or president@tana.org

ఈ కార్యక్రమం లో తానా ప్రాంతీయ ప్రతినిధి శ్రీకాంత్ పోలవరపు, తానా సంయుక్త కోశాధికారి డాక్టర్ రాజేష్ అడుసుమిల్లి, బల్లా భక్త, దినేష్ త్రిపురనేని, వెంకట పొత్తూరు, ఎస్పీ కృష్ణమూర్తి, శాస్త్రి అనిపిండి తదితరులు పాల్గొన్నారు.